WWW.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

8-1-2025



## ముక్కోటి ఉత్సవాలకు సర్వం సిద్ధం

### భద్రాచలానికి పర్యాటక శోభ

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించనున్న తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనానికి దేవస్థానం అధికారులు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది.

భద్రాచలం, మహా






## సాయిరాం హాస్పిటల్‌కు జరిమానా

ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 43 డివిజన్ రేవతి సెంటర్ లోని సాయిరాం హాస్పిటల్ పై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్య తీసుకున్నారు. హాస్పిటల్ వారు తమ సంస్థలోని డ్రైనేజ్ వ్యవస్థను బ్లాక్ చేసినందుకు సంబంధించి 10,000 రూపాయల జరిమానా విధించారు.

ఖమ్మం సిటి, మహా



## చందు క్లిక్‌కి జాతీయ బహుమతి

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయి ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్టంలో సెవెంత్ నేషనల్ వర్క్షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కన్సొలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది.

ఖమ్మం సిటి, మహా




# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం ఖిల్లా

- ఖిల్లా పై శరవేగంగా రోప్‌వే నిర్మాణం
- పర్యాటక కేంద్రంగా ఖిల్లా గుమ్మం
- సందర్శకులను కట్టిపడేసేలా రోప్ వే
- పర్యాటకులకు కనువిందు చేసేలా సకల హంగులతో కూడిన వసతులు
- పర్యాటకం గుమ్మంగా “ఖమ్మం” కావాలి
- ఖిల్లా పైనే రెస్టారెంట్, మినీ థియేటర్, షాపింగ్ కాంప్లెక్స్, వ్యూ పాయింట్
- స్థలాలు టూరిజం శాఖకు అప్పగించండి నెలకొండపల్లి బౌద్ధ స్థూపం
- భక్త రామదాసు ధ్యాన మందిరం ఏర్పాట్లు
- కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడిన మంత్రి తుమ్మల
- పర్యాటక అభివృద్ధి సమీక్షలో మంత్రి “తుమ్మల” .

ఖమ్మం “ఖిల్లా”తెలంగాణ రాష్టానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై, నెలకొండపల్లి బౌద్ధ స్థూపం, భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్‌వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఎండీ ప్రకాశ్ రెడ్డితో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

ఖమ్మం, మహా



FOLLOW: @ANNTELUGU
8-1-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# తెలంగాణకే తలమానికంగా ఖమ్మం ఖిల్లా








KeT^+, Ege/ 07, eTVYä: ఖమ్మం "ఖిల్లా"తెలంగాణ రాష్ట్రానికే తలమానికంగా నిలిపేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాదులోనే టూరిజం కేంద్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక అభివృద్ధిపై, నెలకొండపల్లి బౌద్ధ స్థూపం, భక్త రామదాసు ధ్యాన మందిరం మరియు ఖమ్మం నగరంలో నిర్మించతలపెట్టిన రోప్ వే పనుల పురోగతిపై తెలంగాణ టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సబర్వాల్, ఎండీ ప్రకాశ్ రెడ్డి తో మంత్రి తుమ్మల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ఖిల్లా పై సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పుతూ రోప్ వే సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. ఖిల్లాపై రోప్ వే నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోప్ వే బ్రిడ్జి లోయర్ పాయింట్ లకారం పార్క్ వద్ద ఏర్పాటు చేస్తే సాధ్య సాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను సూచించారు. లేని పక్షంలో ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం నుంచి ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం అలసత్వం లేకుండా త్వరితగతిన చేపట్టాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సందర్శకుల వాహనాలకు ప్రత్యేక స్థలం పార్కింగ్ కేటాయించి అందులో పార్కింగ్ చేసిన పిదప ప్రత్యేకంగా సమకూర్చిన బ్యాటరీ వాహనాల్లో రోప్ వే లోయర్ పాయింట్ కు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కింగ్ కోసం సువిశాల మైదానం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## నాణ్యతకు పెద్దపీట....

**టూ**రిజం హబ్‌గా ఖమ్మం ఖిల్లా ను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎక్కడ కూడా నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలకు అత్యంత ప్రాముఖ్యత ఇస్తున్నట్లు వెల్లడించారు. శరవేగంగా నిర్మాణ పనులు సాగేందుకు, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.

## రూపురేఖలు మారనున్న ఖిల్లా

**ఖి**ల్లా పై అన్ని అంగులతో పర్యాటకులను కట్టిపడేసేలా ఏర్పాట్లు అద్భుతంగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఖమ్మం ఖిల్లా పై రోప్ వే తో పాటు అమ్యూస్ మెంట్ పార్కులు, ఖిల్లా పై మినీ థియేటర్, రెస్టారెంట్, షాపింగ్ మాల్స్, వాటర్ ఫౌంటెన్ ,వ్యూ పాయింట్ మరియు లైటింగ్ అద్భుతంగా తీర్చిదిద్దాలని అన్నారు. సాంప్రదాయం బద్ధమైన వంటకాలు చేసేలా చూడాలన్నారు. ఖిల్లా ఆధునికరణ పనులు పటిష్టంగా చేపట్టాలన్నారు.

## కలెక్టర్ కు ప్రత్యేక ఆదేశాలు

ఖమ్మం ఖిల్లా అభివృద్ధి పనుల పురోగతిపై సమావేశం నుండే మంత్రి తుమ్మల జిల్లా కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడారు. పలు పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు, ఎప్పటికప్పుడు పనులు పురోగతిపై సమీక్షించాలని మంత్రి ఆదేశించారు.

## సుందరికరణకు నిధులు కేటాయింపు....

ఖిల్లా పై రోప్ వే నిర్మాణం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. పర్యాటక శాఖకు అవసరమైన భూమిని అప్పగించేలా రెవెన్యూ యంత్రాంగానికి మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. సుందరికరణ పనులకు అవసరమైన నిధులను మున్సిపల్ కార్పొరేషన్ నుండి మంజూరు చేయాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్స్ సైతం ఇస్తానని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## భారీ సంఖ్యలో పర్యాటకులు

ఖమ్మం జిల్లాను పర్యాటక కేంద్రంగా వర్ధిల్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆధ్యాత్మిక శోభకు నిలయంగా ఉందన్నారు. కిన్నెరసాని ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధి చేపట్టాలని, అలాగే మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం ఖమ్మం జిల్లాకు మణిహారంగా నిలుస్తుందన్నారు. కాకతీయుల కాలంనాటి ఖమ్మం ఖిల్లా కు పూర్వ వైభవం తీసుకువచ్చేలా ఒక అద్భుత కట్టడానికి సాక్ష్యంగా నిలిచే ఖిల్లాను అన్ని హంగులతో ఖిల్లాను రూపురేఖలను మారుస్తున్నట్లు వెల్లడించారు. పర్యాటక గుమ్మం ఖమ్మం ఖిల్లా అనే రీతిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ప్రతినిత్యం ఐదు నుంచి పదివేల మంది సందర్శకులు ఖిల్లాకు వచ్చేలా అన్ని చర్యలు, ఏర్పాట్లు చేయాలన్నారు. సందర్శకులకు ఎక్కడా కూడా ఇబ్బందులు కలక్కుండా హంగులతో కూడిన ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు.

# అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

**ఎర్రుపాలెం, జనవరి 7:మహా:** నిర్ణీత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఎర్రుపాలెం మండలంలో పర్యటించి రూ. 26.30 కోట్ల వ్యయంతో పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జి.పి., ఆరోగ్య ఉప కేంద్ర భవనాలకు ప్రారంభోత్సవాలు చేసారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లాలో మారుమూల ప్రాంతమైన ఎర్రుపాలెం మండల అభివృద్ధి దిశగా చేపట్టే పనులను నిర్ణిత సమయంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని అధికారులను సూచించారు. ఎర్రుపాలెం మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని, నాణ్యత అంశంలో ఎక్కడా రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మీనవోలు గ్రామంలో 21 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, పేగళ్లపాడు గ్రామంలో 8.80 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం, మధిర నుండి ఎర్రుపాలేం ఆర్ అండ్ బి రోడ్డు 17/0 కిలోమీటర్ నుండి 21/3 వరకు, ఎర్రుపాలెం పట్టణ పరిధిలో 18 కోట్ల ప్లాన్ నిధులతో నాలుగు వరుసల రహదారి పనులు, ఎర్రుపాలెం గ్రామంలో 30.60 లక్షలతో చేపట్టిన అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు, ఎస్సీ కాలనీలో 11.25 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులకు, తెల్లపాలెం వద్ద 9.80 లక్షలతో చేపట్టిన 2 సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కంద్రిక గ్రామంలో 7 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమం లో డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, డిపిఓ ఆశాలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ప్రజాప్రతి నిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### సీసీరోడ్లకు నిధులు



ఎస్.టి. ఎస్.డి.ఎఫ్. నిధులు 20 లక్షలతో నిర్మించిన కంద్రిక గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేశారు. బంజర గ్రామంలో 5.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జమలాపురం గ్రామంలో 19.50 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ కు శంకుస్థాపనలు చేశారు.

### వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు

ఉప ముఖ్యమంత్రి సత్యనారాయణపురం గ్రామంలో ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన వెంకటాపురం నుండి గట్ల గౌరారం రోడ్డు అభివృద్ధి పనులకు, సత్యనారాయణ పురం గ్రామంలో 9 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, నారాయణపురం గ్రామంలో 9.75 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసి, నారాయణ పురం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించి, వెంకటా పురం గ్రామంలో 15.50 లక్షలతో చేపట్టిన మూడు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.



# పర్యాటకంగా అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు



**ఖమ్మం, జనవరి 7, మహా:** అడవులను ధ్వంసం చేయకుండా, దానిని ఆస్వాదిస్తూ బతికేందుకు అవసరమైన కాటేజి అభివృద్ధి చేస్తే టూరిజం పెరుగు తుందని, దీనివల్ల స్థానిక ప్రజలకు ఆదాయం మెరుగు అవుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. టూరిజం అభివృద్ధి కావడం వల్ల వ్యాపారాలు బాగా జరుగుతాయని స్పష్టం చేశారు. మంగళవారం ఉప ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లాలో పర్యటించి 5 కోట్ల 83 లక్షలతో చేపట్టిన జమలాపురం అటవీ పార్క్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకంగా ప్రాంతాల అభివృద్ధికి పటిష్ట ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. చాలా సంవత్సరాల నుంచి జమలాపురం దేవాలయ పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రజలు ఆకాంక్షించారని, దీనిని దృష్టిలో ఉంచుకొని గతంలో జమలాపురం చెరువు ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసుకున్నామని, చెరువు కట్ట మీద రోడ్డు వెడల్పు చేసుకుని, గుట్ట మధ్య నుంచి రేమిడిచెర్ల వరకు రోడ్డు వేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వెంటనే జమలాపురం చెరువు, పక్కన కాటేజ్ కోసం పర్యాటక శాఖచే ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. అటవీ శాఖ పరిధిలో ఎకో టూరిజం అభివృద్ధి చేయాలని ప్రత్యేకమైన ఆదేశాలు జారీ చేశామని అన్నారు. అంతర్జాలం ద్వారా ప్రచారం చేస్తే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి ఆహ్లాదకరంగా ఇక్కడ గడుపుతారని అన్నారు.జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కూడా ఆస్కారం ఉంటుందని అన్నారు. జిల్లాలో మారుమూల మండలం ఎర్రుపాలెం అని, ఇక్కడ అధికంగా మనకు ప్రకృతి పరంగా అందమైన గుట్టలు అడవి ఉంది కాబట్టి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని, దీనివల్ల ఉద్యోగాలు, సంపద వస్తాయని అన్నారు. మన మండలానికి వచ్చే పర్యాటకులు అతిథులతో సమానమని, వారిని గౌరవంగా చూసుకుంటే మన ప్రాంతం అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని, ఇక్కడికి వస్తే బాగా చూసుకుంటారు అనే పేరు రావాలని అన్నారు. మండలంలోని అడవి, చెరువులే మన ఆస్తి అని వీటిని మనం సంరక్షించుకోవాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ డిజైన్ నుంచి తుది అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన వరకు ప్రజలకు ఉపయోగపడే విధంగా, జమలా పురం ఆలయానికి వచ్చే భక్తులు ఆహ్లాదంగా గడిపేలా ఉపముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. పార్క్ శంకుస్థాపన కార్యక్రమానికి చాలా రోజుల నుంచి అధికారులు పడిన శ్రమ ఫలితమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎఫ్డివో మంజుల, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులుపాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్

**కొత్తగూడెం, జనవరి 7, మహా:** జనవరి 4,5 తారీఖులలో హైదరాబాద్ లోని గచ్చిబౌలి బాలయోగి స్టేడియం నందు జరిగిన 11th తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో ఒక బంగారు మరియు రెండు వెండి పతకాలను సాధించిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ వీరభద్రంని ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా సన్మానించారు.50-55 సంవత్సరాల వయసు కలిగి 5%ఖఎ%,1500మీటర్స్,400 మీటర్స్ పరుగు పందెం విభాగాలలో పాల్గొన్న హెడ్ కానిస్టేబుల్ వీరభద్రం 1500 మీటర్ల విభాగంలో బంగారు పతకాన్ని, 5 కిలోమీటర్లు 400 మీటర్ల విభాగాలలో వెండి పథకాలను సాదించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ 50 సంవత్సరాల వయసు పైబడి కూడా రాష్ట్రస్థాయి పరుగు పందెం పోటీల్లో పాల్గొని పతకాలు సాధించిన వీరభద్రం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ఉద్యోగులతో పాటు సామాన్య ప్రజలు తమ శారీరక సామర్థ్యాన్ని చాటుకునే విధంగా కూడా ఇలాంటి క్రీడా పోటీలలో పాల్గొని తమకంటూ ప్రత్యేక గుర్తింపును సాదించాలిన్నారు . త్వరలో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో కూడా మరిన్ని పథకాలు సాధించి తనకు మరియు పోలీసులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఎస్పీ ఆకాంక్షించారు. అనంతరం వీరభద్రం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు సుధాకర్, నరసింహా రావు,కృష్ణారావు మరియు పాల్గొన్నారు.



# ముక్కోటి ఉత్సవాలకు సర్వం సిద్ధం

## భద్రాచలానికి పర్యాటక శోభ



**భద్రాచలం, మహా :** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనానికి దేవస్థానం అధికారులు జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. తెప్పోత్సవానికి హంస వాహనం సిద్ధం కాక అధికారులు ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. అలాగే ఉత్తర ద్వార దర్శనం తిలకించేందుకు వీఐపీలు కోసం ప్రత్యేక గ్యాలరీలను సిద్ధం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు ము క్కోటి అధ్యాయనోత్సవాల ఏర్పాట్లను కాగా గత నెల 31న ప్రారంభమైన ముక్కోటి అధ్యాయనోత్సవాలు మంగళవారం నాటికి ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. 8వ రోజులో భాగంగా భద్రాద్రి రామయ్య బలరామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల కోసం ప్రసాద కౌంటర్లను, సమాచార కేంద్రాలను, మరుగుదొడ్లు, మూత్రశాలలను పట్టణంలోని పలు కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. విస్తా కాంప్లెక్స్ పక్కన భక్తులకు ఉచిత వసతి సౌకర్యాన్ని కూడా కల్పించారు.

### భద్రాచలానికి పర్యాటక శోభ

భద్రాచలానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక చొరవతో పర్యాటక శోభను తీసుకు వచ్చారు. టూరిస్టులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించేందుకు గోదావరి తీరంలో 10 గుడారాలను నిర్మించారు. ఈ గుడారాలు అచ్చం పాతకాలం నాటి ఆదివాసీలు నిర్మించుకున్న గుడిసెల తరహాలోని వెదురు, కలపతో నిర్మించారు. రాత్రి పూట గోదావరిపై నుంచి వచ్చే పిల్ల గాలులను ఆస్వాదిస్తూ, నదీ అందాలను తిలకిస్తూ ఆదివాసీ వంటలను ఆరగిస్తూ టూరిస్టులు మధురానుభూతులు పొందేలా ఇక్కడ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇటీవల ములుగు జిల్లా తాడ్వాయి, పస్రా మధ్య అటవీ ప్రాంతంలో ఎకో ఆటూరిజం ఇటీవల ప్రారంభమైంది. ఈ ఐలాండ్లో ఏర్పాటు చేసిన సదుపాయాలు, సోలార్ లైట్ సిస్టమ్, గుడారాలు అన్నింటిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప, నారాయణ పేట, చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు ప్రాంతాల్లో కలప, వెదురుతో తయారు చేసిన విడిది గృహాలను నిర్మించారు. జిల్లాకు టూరిస్టు లను ఆకర్షించేలా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

### ప్రత్యేక ఆకర్షణగా సెల్ఫీ పాయింట్

ఈ ఏడాది ముక్కోటి అధ్యాయం వచ్చే వాళ్ళ లో సెల్ఫీ పాయింటును ప్రత్యేక ఆక ర్షణగా నిర్మించారు. గోదావరి తీరంలో ఏర్పాటు చేసిన ఈ సెల్ఫీ పాయింట్ కు విద్యుత్తును వినియోగించకుండా సోలార్ సొబగులను అద్దారు. సోలార్‌తోనే ఈ లైట్లు వెలుగుతాయి.

# తహశీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ ధర్నా

**నేలకొండపల్లి, జనవరి 7 మహా:** ఎన్నికల హామీలలో భాగంగా రేవంత్ రెడ్డి కామారెడ్డి లో చేసిన డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వివిధ డిమాండ్ల తో కూడిన వినతి పత్రం ను డిప్యూటీ తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...కులగణన, బీసీ కమీషన్ ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలలోపే బీసీ లకు రిజర్వేషన్ పెంపు ను చేస్తామన్న హామీ ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం పెంపు, పంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికలలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. బీసీ సబ్ ప్లాన్ కు నిధులు కేటాయించాలని కోరారు. బీసీ సంక్షేమం కోసం రూ.20 వేల కోట్ల ను కేటాయింపు చేయాలని కోరారు. జిల్లా నాయకులు మన్నె కృష్ణారావు, ఎస్.కె.షర్ఫుద్దీన్, మండల కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, నరసింహారావు, బాజా రామకృష్ణ, గెల్లా సాయి, కొండ హర్ష, కందరబోయిన గోపి, తొగాటి నాగచారీ, పి.దివాకర్ పాల్గొన్నారు.



# 'చందు ' క్లిక్ కి జాతీయ బహుమతి

**ఖమ్మం సిటి, జనవరి 07, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయి ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్క్షాప్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కన్సొలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర, ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120 మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ, నృత్యాలు, జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుకి కన్సొలేషన్ విభాగంలో బహుమతి లభించడం విశేషం. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.



# సాయిరాం హాస్పిటల్‌కు మున్సిపల్ కార్పొరేషన్ జరిమానా

**ఖమ్మం సిటి, జనవరి 07, మహా:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 43 డివిజన్ రేవతి సెంటర్ లోని సాయిరాం హాస్పిటల్ పై మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చర్య తీసుకున్నారు. హాస్పిటల్ వారు తమ సంస్థలోని డ్రైనేజ్ వ్యవస్థను బ్లాక్ చేసినందుకు సంబంధించి 10,000 రూపాయల జరిమానా విధించారు. ఈ వ్యవహారం పై సానిటరీ జవాన్ శివారెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ భీమయ్య, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ చేపడుతూ, చట్టబద్ధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ ప్రతిపాదించిన పథకాలు, నగర శుభ్రత కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలు కావడంతో, రివ్యూ చేస్తున్న సంస్థ అధికారులు ఈ చర్యను సమర్థించారు.

# మత్స్యకారులు అభివృద్ధి సాధించాలి

## జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్



**నేలకొండపల్లి, జనవరి 7 మహా:** మత్స్యకారులు శాస్త్రీయ పద్ధతులను ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి శివప్రసాద్ సూచించారు. మండలం లోని బైరవునిపల్లి లో మత్స్యకారులకు ఐసీఏఆర్–సీఐఎస్ఏ, ఆర్ఆర్సీ విజయవాడ వారి ఆధ్వర్యంలో చేపల పెంపకం పై అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...మారుతున్న కాలానుగుణంగా మత్స్య రైతులు నూతన పద్ధతులను పాటించాలని సూచించారు. మత్స్య రంగం అభివృద్ధి కి తోడ్పాటు ను అందించాలని కోరారు. రాష్ట్రం, జిల్లా ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. చేపల పెంపంకం పై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహంతో ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పాలిటిక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్.చంద్రశేఖర్, శాస్త్రవేత్తలు రమేషాథోడ్, అజిత్ కేశవ్, సిబ్బంది రాజు, శంకర్, చేపల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు పెద్దపాక రామదాసు, ప్రధాన కార్యదర్శి పెద్దపాక వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడుఉ పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక మదారు, పి.వెంకటేశ్వర్లు, మైసూల్, పెద్దపాక ముత్తయ్య, రాములు, జక్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బస్సు డిపో రోడ్ వెడల్పుచేయాలని డిమాండ్



**ఖమ్మం సిటి, జనవరి 07, మహా:** ఖమ్మం బస్సు డిపో రోడ్‌ను 80 అడుగుల వెడల్పు చేయాలని సీపీఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ, మయూరి సెంటర్ నుంచి బైపాస్ రోడ్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో డివైడర్ లు ఏర్పాటు చేసి సమస్యను పెంచారని ఆరోపించారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి మంత్రి జోక్యం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారుడు లైసెన్స్ కలిగి ఉండాలి

## వైరా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర

**వైరా, జనవరి 07, మహా:** వైరా రవాణా శాఖ, యూనిట్ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ముఖ్యంగా మూల మలుపులు, క్రాస్ రోడ్డులు వద్ద , ఇరుకు వంతెన మీద ఓవర్ టేక్ చేసేటప్పుడు ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున.. ఆయా సంధర్భాల బట్టి వేగం తగ్గించుకావాలన్నారు. హార్న్ మోగించడం, అవసరమైతే ఒక్క క్షణం ఆగటం తప్పనిసరిగా అని ఉదాహరణల సహితంగా గతంలో పరిసర ప్రాంతాలలో జరిగిన ప్రమాదాలను గుర్తు చేశారు. ప్రమాదాలు జరిగిన ప్రాణ నష్టం జరగకుండా హెల్మెట్, సీటు బెల్ట్ రక్షిస్తుందని తప్పనిసరిగా ధరించాలని సూచిస్తూ ...హెల్మెట్ మీద..ముందు, వెనుక వైపున .. “నన్ను ధరించు – నిన్ను రక్షిస్తా” అనే నినాదాన్ని రేడియం స్టికర్స్ తో అంటించి..ద్విచక్ర వాహన డ్రైవర్స్ హెల్మెట్ ధరించడం వలన తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ బడే సాయిబ్, ప్రసాద్, కృష్ణారావు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# మిర్చి పంట విక్రయాలు సజావుగా జరగాలి

## అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి





**ఖమ్మం, మహా:** మిర్చి పంట విక్రయాలు సజావుగా జరిగేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మిర్చి మార్కెట్ సీజన్ కార్యకలాపాలపై, మిర్చి రాబడులు, హెూం గార్డ్స్ కేటాయింపు, మిర్చి రేట్ హెచ్చు, తగ్గుదల, ఫైర్ ఇంజన్ ఏర్పాటు, మిర్చి యార్డులో సౌకర్యాలు, తదితర అంశాలపై మిర్చి ట్రేడర్లు, కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం, పోలీస్, ఫైర్, మునిసిపల్, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో 59 వేల ఎకరాల్లో మిర్చి పంట సాగు జరిగిందని, లక్షా 18 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి రావచ్చని అన్నారు. మన జిల్లాలోని మిర్చి యార్డుకు ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల నుంచి పంట వచ్చే అవకాశం ఉందని అన్నారు. మన జిల్లా నుంచి ఇతర రాష్ట్రాలకు, దేశాలకు కూడా మిర్చి పంట ఎగుమతి జరుగుతుందని అన్నారు. 2021 –22 ఆర్థిక సంవత్సరంలో సరాసరి 17 వేల ధర వచ్చిందని, గత 2 సంవత్సరాలు ధర 20 వేలకు పైగా పోయిందని, అంతర్జాతీయ మార్కెట్ కారణాల వల్ల ప్రస్తుతం పంట వచ్చే సమయానికి ధర 14 వేలకు తగ్గిపోతుందనే అంచనా ఉందని అధికారులు తెలిపారు. మార్కెట్ యార్డులో సీసీ కెమెరా, టాయిలెట్స్, బయో మెట్రిక్ సిస్టం, మిర్చి గ్రేడింగ్ యంత్రాలు, మొదలగు వసతులు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం ఏ.ఎం.సి. పరిధిలో 18 లక్షల బస్తాలను భద్ర పరిచేందుకు 19 కోల్డ్ స్టోరేజీలు ఉన్నాయని, ఖమ్మం మార్కెట్ యార్డులో మిర్చి సీజన్ సందర్భంగా అదనంగా 20 మంది సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, మార్కెట్ యార్డ్ వద్ద భద్రత కోసం 20 మంది హెూం గార్డులను కేటాయించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ట్రాఫిక్ సమస్య రాకుండా వాహనాలను రెగ్యులేషన్ చేయాలని, ఖమ్మం మార్కెట్ యార్డ్‌కు అన్ని మార్గాల నుంచి వచ్చే మిర్చి వాహనాలను నియంత్రిస్తూ వాహనాలు యార్డుకు అనుమతించి మార్కెట్కు వచ్చే అంతర్గత రోడ్లపై ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, ఏసిపి యు.ఎస్. రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి బి. అజయ్ కుమార్, ఖమ్మం మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్, ఖమ్మం చిల్లీస్ ట్రేడర్స్ ప్రెసిడెంట్, కోల్డ్ స్టోరేజ్, దిగుమతి, మిర్చి శాఖ కార్యదర్శి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### అగ్నిమాపక వాహనం అందులోబాటులో ఉండాలి

మార్కెట్ యార్డు వద్ద మిర్చి పంట విక్రయాల నేపథ్యంలో అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. విక్రయాల సమయంలో మార్కెట్ యార్డు దగ్గర పటిష్ట భద్రత, ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. మార్కెట్ దగ్గర పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.

# పార్కుల్లో అపరిశుభ్రతపై కమిషనర్ అసంతృప్తి



**ఖమ్మం కార్పొరేషన్, జనవరి 07, మహా:** మున్సిపల్ కమిషనర్ అభిలాష్ అగస్త్య మంగళవారం శానిటేషన్ విసిట్ లో భాగంగా 21, 22, 45, 50 డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా డివిజన్లలో స్వీట్ మెషిన్ ద్వారా రోడ్ల శుభ్రతను పరిశీలించారు. ప్రతి రోజూ ఎన్ని కిలోమీటర్ల రోడ్లు శుభ్రం చేస్తున్నామో, స్లీపింగ్ మిషన్ ఎక్కడ పనిచేస్తున్నదీ అనే వివరాలను సానిటరీ జవాన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ డివిజన్లలో వర్కర్స్ ఎంతమంది ఉన్నారు, ఎంతమంది గైబయ్యారు అనే వివరాలపై సానిటరీ జవాన్లతో మాట్లాడారు. 45 డివిజన్లో శానిటేషన్ వర్కర్స్ తో మాట్లాడిన కమిషనర్, వారు రోజు ఏ సమయానికి రానివారో, డివిజన్ వారీగా శానిటేషన్ ప్లాన్ ఉందో లేదో అడిగారు. కాలువలు, రోడ్ల శుభ్రత ఎలా ఉందో, ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారో, శుభ్రం చేసే విధానాన్ని కూడా పరిశీలించారు. 50 డివిజన్లో పార్కు వద్ద చెత్త, చెత్తకుప్పల శుభ్రత లేకపోవడంపై కమిషనర్ సంబంధిత సానిటరీ ఇన్స్పెక్టర్ ను ప్రశ్నించారు. తక్షణమే శుభ్రం చేసి, కుప్పలని తొలగించాలని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ ను, “మీరు ఎందుకు శుభ్రం చేయలేదని?” అంటూ ప్రశ్నించారు.

# జర్నలిస్టులకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలి

**ఇల్లందు, జనవరి 7, మహ :** రోజు దేశంలో ఏదో ఒకచోట జర్నలిస్టులపై దాడులు, హత్యాకాండలు అరికట్టేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని ఇల్లందు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. ఛత్తీస్గడ్ ఎన్డి టీవీ జర్నలిస్టు ముకేష్ చ%శీ%ద్రకర్ హత్య ను ఖండిస్తూ ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి కొత్త బస్టాండు వద్దు అంబేత్కర్ విగ్రహ%శీ% ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా రాజేష్ మాట్లాడుతు, ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో ఓ కాంట్రాక్టర్ అవినీతిని వెలికి తీసినందుకు ఎన్డీటీవీ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాషవికంగా హత్య చేసిన దుండగులను, ఇందుకు కారకుడైన సదర్ కాంట్రాక్టర్ శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సరికొండ ప్రసాద్, మాటేటి మధు, శనిగరపు రాజేష్, శేషయ్య, దాస్యం సురేంద్రబాబు, చాగర్ల సంతోష్, బత్తుల రాధాకృష్ణ, మహేందర్, సాధన పల్లి ఇన్ వివేకానంద, ఏఎస్ రావు, చాంద్ పాషా, విజ్ఞాన్, రాకేష్, సలీం పాషా, సునీల్, డేనియల్ జర్నలిస్టులు పాల్గొన్నారు



మహా పత్రిక
ANN తెలుగు



# మున్సిపాలిటీలో నిర్లక్ష్య వైఖరి

**కొత్తగూడెం, జనవరి 7, మహా :** చెత్త తొలగింపు కోసం కొత్తగూడెం మున్సిపాలిటీలో కొనుగోలు చేసిన వాహనాలు నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారాయి. గత ప్రభుత్వ హయాంలో 36 వార్డుల కోసం ప్రత్యేకంగా కొన్న నాలుగు చక్రాల వాహనాలు ఇప్పటికీ రిజిస్ట్రేషన్ నెంబర్ లేకుండా తిరుగుతున్నాయి. ఈ వాహనాలు రిజిస్టర్ అయ్యాయా..? లేదా అనే సందేహం నడుస్తుండగా, వాహనాలపై నెంబర్ల లేమి పలు అనుమానాలకు దారి తీస్తోంది. వాహనాలను నడిపే డ్రైవర్లు లైసెన్సులు కలిగి ఉన్నారా..? హెవీ బ్యాడ్జ్ ఉన్నవారే ఆ వాహనాలను నడుపుతున్నారా? అనే ప్రశ్నలకు ఇప్పటివరకు సమాధానం లేదు. కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని సరైన ప్రామాణికత లేకుండా నియమించారని పలువురు విమర్శిస్తున్నారు. వాహనాలకు ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల ప్రమాదాల సమయంలో నష్టాన్ని భరించే భారం మున్సిపాలిటీపై పడే అవకాశం ఉందని తెలుస్తోంది. డ్రైవర్లు బీమా లేకుండా వాహనాలను నడపడం, ప్రాణాలకు హాని కలిగే ప్రమాదాలను పెంచుతోంది. కాంట్రాక్టు కార్మికులు నాలుగు నెలలకోసారి జీతం పొందుతున్నారని, అప్పుడు కూడా అదనపు కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ప్రజల్లో అసంతృప్తి పెరిగే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు. ఆధికారులు తగిన చర్యలు తీసుకొని పారదర్శకతను చాటుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### వాహనాలకు నెంబర్లు ఎక్కడ?

- చెత్త వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకపోవడం వెనుక ఉన్న రహస్యం..
- డ్రైవర్లకు లైసెన్సులు, వాహనాలకు ఇన్సూరెన్స్ - ఎవరి భాద్యత
- కాంట్రాక్ట్ కార్మికుల జీతాల మాటేంటి..
- ప్రమాదాలు జరిగితే బాధిత కుటుంబాలకు భరోసా ఎక్కడ..?



## జర్నలిస్టులకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలి



**ఇల్లందు, జనవరి 7, మహా :** రోజు దేశంలో ఏదో ఒకచోట జర్నలిస్టులపై దాడులు, హత్యాకాండలు అరికట్టేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టాలను తీసుకురావాలని ఇల్లం దు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు గుర్రం రాజేష్ డిమాండ్ చేశారు. ఛత్తీస్గఢ్ ఎన్డి టీవీ జర్నలిస్టు ముకేష్ చంద్రకర్ హత్య ను ఖండిస్తూ ఇల్లందు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి కొత్త బస్టాండు వద్దు అంబేత్కర్ విగ్రహ%శీ% ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధ్బంగా రాజేష్ మాట్లాడుతు, ఛత్తీస్ఘడ్ రాష్ట్రంలో ఓ కాంట్రాక్టర్ అవినీతిని వెలికి తీసినందుకు ఎన్డీటీవీ జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాషవికంగా హత్య చేసిన దుండగులను, ఇందుకు కారకుడైన సదర్ కాంట్రాక్టర్ శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సరికొండ ప్రసాద్, మాటేటి మధు, శనిగరపు రాజేష్, శేషయ్య, దాస్యం సురేంద్రబాబు, చాగర్ల సంతోష్, బత్తుల రాధాకృష్ణ, మహేందర్, సాధన పల్లి ఇన్ వివేకానంద, ఏఎస్ రావు, చాంద్ పాషా, విజ్ఞాన్, రాకేష్, సలీం పాషా, సునీల్, డేనియల్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతే చర్యలు



**కొత్తగూడెం, జనవరి 07, మహా :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ సూచనలతో కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు మంగళవారం నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని ప్రదాన కూడళ్ల వద్ద నంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను ఆపి వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోజు సుమారుగా నంబర్ ప్లేట్లు లేని 40 వాహనాలను ఆపి వారికి కౌన్సెలింగ్ నిర్వహించి జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు పట్టణ ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. చైన్ స్నాచింగ్ మరియు దొంగతనాలకు పాల్పడే నేరస్తులు ఎక్కువగా నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను వినియోగిస్తున్నారని, అట్టి నేరాలను అదుపు చేయడం కోసమే నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ట్రాఫిక్ ఎస్ఐలు నరేష్, మదార్ ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాడ్యూల్లో సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు పై నివేదికలు సమర్పించాలి.. కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న భూమాత పోర్టల్ అమలకు ముందు మాడ్యూల్లో తలెత్తే సమస్యలు మరియు వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి ఆర్డీవోలు, తాసిల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమాత మాడ్యూల్ అమలు లో భాగంగా పోర్టల్ లో తలెత్తే సమస్యలు, వాటి పరిష్కార మార్గాలకు తీసుకోవలసిన చర్యలను అందరూ తాసిల్దారులు లిఖితపూర్వకంగా నిర్దేశిత పట్టిక ద్వారా తెలియజేయాలని ఆదేశించారు. వచ్చిన సూచనలు, సలహాలను ఉన్నతాధికారులకు పంపడం ద్వారా మాడ్యూల్ లో మార్పులు చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న భూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ చట్టం, కొత్తచట్టం పై తాసిల్దార్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాల పరిధిలో ఉన్న అటవీ శాఖ భూముల వివరాలను అటవీ శాఖ గెజిటెడ్, రెవెన్యూ రికార్డులతో సరిచూసి ఏ సర్వే నెంబర్లు ఎంత అటవీ భూములు ఉన్నాయో గుర్తించాలని ఆదేశించారు. దీని ద్వారా మిగిలిన ప్రభుత్వ భూములను ఎయిర్ పోర్ట్, ఇరిగేషన్ ప్రాజెక్టులు, రోడ్లు వంటి తదితర అభివృద్ధి పనులకు ఉపయోగించుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ ఇరువురు

**నేలకొండపల్లి, జనవరి 7 మహా:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా లోని కోదాడ కు చెందిన యం.ఉపేందర్, నాగేశ్వరరావు అనే ఇరువురు మంగళవారం ఖమ్మం నుంచి కోదాడ బైక్ పై వెళ్తున్నారు. నేలకొండపల్లి లోని బస్టాండ్ దగ్గరకు రాగానే ఓ కారు యూ టర్న్ చేస్తుండుగా ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానిక ప్రభుత్వ హస్పిటల్ లో ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం 108 ద్వారా ఖమ్మం తరలించారు.



మహా పత్రిక

## నర్సరీలో మొక్కల పెంపకంపై దృష్టి సారించాలి



**నేలకొండపల్లి, జనవరి 7 మహా :** నర్సరీలో మొక్కల పెంపకం పై దృష్టి సారించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని వివిధ గ్రామాలలో మంగళవారం పర్యటించారు. నర్సరీల ను సందర్శించి సిబ్బంది కి తగిన సూచనలు, సలహాలు అందించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల సూపర్ చెక్ సర్వే ను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... గ్రామపంచాయతీ నర్సరీల ద్వారా వచ్చే ఏడాది మొక్కల పెంపకం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే చాలా వరకు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. మిగిలిన నర్సరీలలో పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పాత వాటి స్థానంలో నూతనంగా కన్వర్షన్ కోసం మొక్కలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## జూదగాళ్ల పని ఫట్



**సత్తుపల్లి, జనవరి 7: మహా:** సంక్రాంతి పండుగ సమీపించడంతో పోలీస్ శాఖ జూదగాళ్ళపై ఉక్కు పాదం మోపింది. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాలలో పేకాట,కోడిపందాల నిర్వహణలో కేసులు ఉన్న నిందితులకు,కోడి కత్తులు తయారు చేసేవారికి, కోడికత్తులు కట్టేవారికి పేకాట రాయుళ్లకు సుమారు 25 మందికి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కౌన్సిలింగ్ నిర్వహించారు.దీనిలో భాగంగా భవిష్యత్తులో మరల జూదంలో పాల్గొనకుండా జూదగాళ్ళను సత్తుపల్లి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచి పూచీకత్తు నిమిత్తం లక్ష రూపాయల మొత్తాన్ని జమ చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు,పేకాట నిర్వహించకూడదని నిబంధన మీరి జూదం నిర్వహిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేకాట,కోడి పందేలు నిర్వహిస్తున్న సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు డయల్ 100 కు,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్: 87126 59167 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సంక్రాంతి పండుగ సాంప్రదాయపద్ధంగా సంతోషంగా జరుపుకోవాలని మండల ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.


## వేమన పద్యాలు విలువలు పెంపొందిస్తాయి

**సత్తుపల్లి, జనవరి 7: మహా:** వేమన పద్యాలు మనిషిలో నైతికత,మానవీయ విలువలు, మాతృభాష పట్ల మమకారాన్ని , జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి నక్కా రాజేశ్వరరావు అన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతిని పరిష్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 100 పాఠశాలలను వేమన పద్య పోటీలకు ఎంపిక చేశారు.ఈ పోటీలకు విశ్వశాంతి విద్యాలయం ఎంపికైంది. మంగళవారం విశ్వశాంతి పాఠశాలలో పద్య పోటీలు జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేశ్వరరావు విద్యార్థుల్లో విజేతలకు మెడల్స్, ప్రశంసా పత్రాలు, వేమన పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో విలువలు పెంపొందించేందుకు భాషా సామర్థ్యాల సాధనకు వేమన శతకం చక్కని పరిష్కార మార్గం అన్నారు. విశ్వశాంతి యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, జనవరి 07, మహా:** సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంతవరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన పనుల మ్యాప్ లను కలెక్టర్ పరిశీలించారు. సత్తుపల్లి ట్రంక్ పనులు, యాతాలకుంట టన్నెల్ పూర్తి, జూలూరుపాడు టన్నెల్ పనుల వివరాలు, పంప్ హౌస్ ల పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కాలువల పరిస్థితి, పాలేరు నియోజకవర్గం లోని లింక్ కెనాల్ ఏర్పాటు పనులు, భూ సేకరణ, అటవీభూముల స్థితిగతులు, ఇతర శాఖల అనుమతుల గురించి అధికారులను వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సీతారామ ప్రాజెక్టు పనులకు సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, అధికారులు భూనిర్వాసితులతో సంప్రదింపులు జరిపి, మిగులు భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అటవీ భూమలకు సంబంధించి ఆ శాఖ నుండి అనుమతుల దృష్టి పెట్టాలన్నారు.ప్రభుత్వ లక్ష్యం మేరకు చివరి ఆయకట్టు వరకు నీళ్ల ఇచ్చే విధంగా పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఇర్రిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్షలాది డప్పుల-వేలాది గొంతుల రథయాత్రకు మద్దతు



**కొణిజర్ల, జనవరి 7:మహా:** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఖమ్మం జిల్లాలో లక్షలాది డప్పుల-వేలాది గొంతుల కళాకారుల రథయాత్ర నిర్వహణ జోరుగా సాగుతోంది. ఎంఎస్పి జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ, ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బెల్లంకొండ రవి మాదిగ సమక్షంలో జరిగిన సమావేశంలో, ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే మహా ప్రదర్శన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాదిగ కళాకారులు, అనుబంధ సంఘాలకు దిశానిర్దేశం చేస్తూ, ప్రతిపల్లె చైతన్య యాత్రతో ప్రజల మనోభావాలను ప్రభావితం చేయాలని సూచించారు. తూరుగంటి అంజయ్య మాదిగ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకపోతే, ఫిబ్రవరి 7న మాదిగల మహా ప్రదర్శనకు ఖమ్మం జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలి," అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు ఇలారపు మురళీ మాదిగ, మండల అధికార ప్రతినిధి కొర్లకంటి రవికుమార్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు చాట్ల భాస్కర్ మాదిగ, గొడ్డుగొర్ల పెద్ద శీను మాదిగ, గొడ్డుగొర్ల చిన్న శీను మాదిగ, గొర్ల మధుబాబు మాదిగ, సుధాకర్, భద్రయ్య, చిన్నికృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## దాడులను ఉపేక్షించం

**ఎర్రుపాలెం, జనవరి 7, మహా:** హైదరాబాదులో గాంధీ భవన్ పై, బీజేపి కార్యాలయాలపై జరిగిన దాడులపై ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి గొప్పలు మాట్లాడే బిజెపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిదోరి గౌరవ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంకగాంధీ పైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి. బిజెపి కార్యాలయం, గాంధీభవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించం. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తాం

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**ఖమ్మం సిటీ , జనవరి 07, మహా:** ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతంలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600 బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు.ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పూనుకున్నారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ నజీర్ 28 సం,, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.